

జెసి రామ్ సుందర్ రెడ్డి బాధ్యతల స్వీకరణ

ప్రజాశక్తి - భీమవరం



బాధ్యతలు స్వీకరిస్తున్న రామ్ సుందర్‌రెడ్డి

జిల్లా జాయింటు కలెక్టరుగా ఎస్.రామ్‌సుందర్ రెడ్డి శుక్రవారం ఉద్యోగ బాధత్యలు చేపట్టారు. జిల్లా కలెక్టరు కార్యాలయంలో జాయింటు కలెక్టరు ఛాంబర్‌లో ఇన్‌ఛార్జి జెసి ఎం.సూర్యతేజ నుంచి ఛార్జ్ తీసుకున్నారు. జిల్లాలో పరిస్థితులు, రీ సర్వే జరుగుతున్న తీరు, జిల్లా అధికారులు వివరాలు ఆయన తెలుసుకున్నారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన జిల్లా జాయింట్ కలెక్టర్ రామ్ సుందర్‌రెడ్డిని డిఆర్‌ఒ కె.కృష్ణవేణి, భీమవరం ఆర్‌డిఒ దాసి రాజు, ట్రెయినీ డిప్యూటీ కలెక్టరు డి.అఖిల, కలెక్టరేట్ ఎఒ వై.దుర్గాకిషోర్, డిఎల్‌డిఒ కెసిహెచ్ అప్పారావు, సమాచార శాఖ సహాయ సంచాలకులు డి.నాగార్జున మర్యాదపూర్వకంగా కలిశారు.

కేంద్ర ప్రభుత్వ దుర్మార్గ పాలనను.. నిలదీయండి

సిపిఎం, సిపిఐ రాజకీయ ప్రచార భేరిలో నేతలు

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వ ప్రజా, కార్మిక, కర్షక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ సిపిఎం, సిపిఐ ఆధ్వర్యంలో ప్రచార భేరి యాత్ర జిల్లాలోని అన్ని మండలాల్లో శుక్రవారం ప్రారంభమైంది. ఈ సందర్భంగా నేతలు ఇంటింటికీ వెళ్లి బిజెపి వైఖరిని ఎండగట్టారు. అనంతరం ప్రజలకు కరపత్రాలు పంపిణీ చేశారు.



భీమవరం : కరపత్రాలు అందజేస్తున్న సిపిఎం, సిపిఐ నేతలు

ప్రజాశక్తి - భీమవరం

దేశంలో ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిందని, ప్రతి ఒక్కరూ గొంతెత్తి కేంద్ర ప్రభుత్వ దుర్మార్గ పాలనను నిలదీయాల్సిన సమయం ఆసన్నమైందని ఉమ్మడి కమ్యూనిస్టుల రాజకీయ ప్రచార భేరి పిలుపునిచ్చింది. మోడీ, అమిత్‌షా నాయకత్వంలో బిజెపి, ఆర్‌ఎస్‌ఎస్ కూటమి అన్నదమ్ముల కలిసిమెలిసి ఉంటున్న ప్రజల మధ్య మతవిద్వేషాలు రెచ్చగొడుతోందని, రాబోయే రోజుల్లో బిజెపిని సాగనంపి, దేశాన్ని కాపాడుకోవాలని రాజకీయ ప్రచార భేరి బహిరంగ సభ ప్రతిభ బూనింది.

సిపిఎం, సిపిఐ ఆధ్వర్యంలో ఈ నెల 14 నుంచి 30వ తేదీ వరకూ చేపట్టిన రాజకీయ ప్రచార భీరి భీమవరంలో శుక్రవారం ప్రారంభమైంది. అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి సిపిఐ, సిపిఎం నేతలు పూలమాల వేసి నివాళులర్పించి రాజకీయ ప్రచార భేరిని ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రకాశం చౌక్ సెంటర్లో ఏర్పాటు చేసిన బహిరంగ సభకు సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి.వాసుదేవరావు, సిపిఐ జిల్లా సమితి నాయకులు చల్లబోయిన రంగారావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా సిపిఐ, సిపిఎం జిల్లా కార్యదర్శులు భీమారావు, బి.బలరాం మాట్లాడారు. మోడీ ప్రభుత్వాన్ని గద్దె దింపితేనే ప్రజాస్వామ్యానికి మనుగడ అన్నారు. మోడీ అధికారంలోకి వచ్చి తొమ్మిదేళ్లు గడుస్తున్నా దేశ ప్రజల సమస్యలు నేటికీ అపరిష్కృతంగానే ఉన్నాయన్నారు. నిత్యం పెరుగుతున్న ధరలతో ప్రజలు విసిగిపోయారన్నారు. మరోవైపు కార్మికుల, రైతుల, వ్యవసాయ కార్మికుల, సామాన్య మధ్యతరగతి ఉద్యోగుల, ప్రజల హక్కుల్ని కాలరాసేలా చట్టాలు తీసుకొస్తోందని విమర్శించారు. కార్మిక చట్టాలను తుంగలోకి తొక్కి కార్పొరేట్లకు అనుకూలమైన లేబర్ కోడ్లను తీసుకొచ్చిందన్నారు. వ్యవసాయ రంగాన్ని ఉరితీసేలా నూతన వ్యవసాయ చట్టాలు తీసుకొచ్చారని విమర్శించారు. రాష్ట్రాల పరిధిలో ఉన్న విద్యుత్ చట్టాన్ని సవరించి విద్యుత్ బిల్లును తీసువచ్చారన్నారని తెలిపారు. వ్యవసాయ మోటార్లకు మీటర్లు పెట్టి రైతుల మెడకు ఉరిని బిగిస్తున్నారన్నారు. దేశ ప్రజాస్వామ్యం తీవ్ర ప్రమాదంలో పడిపోయిందన్నారు. ప్రజలు ఎలా జీవించాలో, ఏ తిండి తినాలో, ఏ బట్ట కట్టాలో, ఏ బాషా మాట్లాడాలో కూడా బిజెపి నేతలే చెప్పడం అంటే అంత కన్నా సిగ్గుచేటు ఇంకొకటి లేదన్నారు. దేశ ప్రజల మధ్య మత చిచ్చు రేపుతోందని విమర్శించారు. తనకు వ్యతిరేకంగా ఉన్న ప్రతిపక్ష పార్టీల రాష్ట్రాల్లో ప్రభుత్వాలను కూలగొడుతూ, తన అనుకూల ప్రభుత్వాలను నెలకొల్పుతూ ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తోందన్నారు. దేశ ఆర్థిక వ్యవస్థకు మూలమైన ప్రభుత్వ రంగాన్ని నిర్వీర్యం చేస్తూ కార్పొరేట్ సేవలో మునిగిపోయిందన్నారు. నేడు దేశంలో ఎన్నడూ లేని స్థాయిలో నిరుద్యోగం పెరగడానికి మోడీ ప్రభుత్వమే కారణమన్నారు. ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాల జాడ లేకుండా పోయిందన్నారు. మేధావులు, అభ్యుదయ వాదులు, విద్యావంతులు, మహిళలు, దళితులు, గిరిజనులు, మైనార్టీల మీద దాడులు, హత్యలు పెరిగాయన్నారు. దేశాన్ని అన్ని విధాలా అధోగతి పాలు చేసిన ఘనత బిజెపికే దక్కిందన్నారు. ప్రత్యేక హోదా, విభజన హామీలు, రైల్వే జోన్, కడప ఉక్కు పరిశ్రమ, పోలవరం ప్రాజెక్ట్‌కు నిధులు విషయాన్ని బిజెపి ప్రభుత్వం పూర్తిగా మర్చిపోయిందన్నారు. విశాఖ ఉక్కును బలోపేతం చేయకుండా, ముడి సరుకును కేటాయించకుండా నష్టాలు వస్తున్నాయనే సాకు చూపి కార్పొరేట్లకు అప్పగించేందుకు పూనుకుందన్నారు. అయినా ముఖ్యమంత్రి నోరు మెదపడం లేదన్నారు. టిడిపి కేంద్రం చేస్తోన్న అన్యాయంపై కనీసం మాట్లాడడం లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వ విధానాలపై ఆందోళన చేస్తోన్న టిడిపి కేంద్రం చేస్తోన్న అన్యాయాలపై మిన్నకుండిపోవడం రాష్ట్రానికి, రాష్ట్ర ప్రజలకు ద్రోహం చేసినట్టే అన్నారు. ప్రశ్నిస్తానని పార్టీ పెట్టిన జనసేన రాష్ట్రానికి జరుగుతున్న అన్యాయంపై ప్రశ్నించిందేలేదన్నారు. ఇప్పటికైనా రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం చేస్తున్న అన్యాయంపై వామపక్షాలు చేస్తున్న ఆందోళనల్లో మిగిలిన పార్టీలు కూడా కలిసి రావాలని కోరారు. అనంతరం ప్రకాశంచౌక్ సెంటర్ నుండి అంబేద్కర్ చౌక్, ప్రకాశం చౌక్ మీదుగా తహశీల్దార్ కార్యాలయం వద్ద ఉన్న గాంధీ విగ్రహం వరకూ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో దారిపొడువునా కరపత్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎం.వైకుంతరావు, జె.సత్యనారాయణ, సిపిఐ జిల్లా నాయకులు ఎం.సీతారాం ప్రసాద్, కె.వెంకట్రావు, ఎస్.పుష్పకుమారి, లక్ష్మణరావు, సిపిఎం నాయకులు చెల్లబోయిన వెంకటేశ్వరరావు, బి.చైతన్య ప్రసాద్, డి.నాగు, కె.కృష్ణ పాల్గొన్నారు.

నరసాపురం రూరల్ : ప్రజా వ్యతిరేక బిజెపిని సాగనంపి దేశాన్ని కాపాడుకుందామని సిపిఎం, సిపిఐ నాయకులు పిలుపునిచ్చారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా ప్రచార భేరి కార్యక్రమాన్ని ప్రారంభించామని వామపక్ష నేతలు కవురు పెద్దిరాజు, నెక్కంటి సుబ్బారావు తెలిపారు. ఈ సందర్భంగా అంబేద్కర్ సెంటర్లో విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం సభ నిర్వహించారు ఈ సభకు సిపిఎం పట్టణ కార్యదర్శి ముచ్చర్ల త్రిమూర్తులు అధ్యక్షత వహించారు. అనంతరం కవురు పెద్దిరాజు, నెక్కంటి సుబ్బారావు మాట్లాడారు. సభ అనంతరం పట్టణంలోని ప్రముఖ కోడళ్లలో ర్యాలీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు తెలగంశెట్టి సత్యనారాయణ, జె.రామ్మోహన్‌రావు, పొన్నాడ రాము, బూడిద జోగేశ్వరరావు, పొగాకు నారాయణరావు, రామలింగం, కోడి లక్ష్మణ్, సిపిఐ నాయకులు పాల్గొన్నారు.



ఆచంటలో..



ఆకివీడులో..

యలమంచిలి : కేంద్రంలోని బిజెపి ప్రభుత్వాన్ని గద్దె దింపేవరకూ ప్రజాతంత్ర వాదులంతా కలిసి రావాలని సిపిఎం మండల కార్యదర్శి కానేటి బాలరాజు పిలుపునిచ్చారు. సిపిఎం కేంద్ర కమిటీ పిలుపు మేరకు ఈ నెల 14 తేదీ నుండి 20వ తేదీ వరకూ మండల వ్యాప్తంగా సిపిఎం ప్రచార భేరి కొనసాగుతుందన్నారు. కార్యక్రమంలో నాయకులు భారతి రెడ్డి జార్జి, దేవ సుధాకర్, మాసవరపు సుబ్బారావు, గొల్ల ఏడుకొండల శ్రీనివాస్, ఎం.ఆంజనేయులు, ఎస్.భాస్కరరావు, టి.స్టాలిన్, చిట్టిబాబు, కె.వెంకటేశ్వరరావు, ఎం.రాజేష్ పాల్గొన్నారు.

ఆకివీడు : కేంద్ర ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలను నిరసిస్తూ సిపిఎం ప్రారంభించిన ఇంటింటా ప్రచార భేరి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జెఎన్‌వి గోపాలన్ పిలుపునిచ్చారు. స్థానిక పార్టీ కార్యాలయం వద్ద జరిగిన ప్రచార భేరి ప్రారంభ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. అనంతరం అక్కడి నుండి ప్రారంభమైన ర్యాలీ అంబేద్కర్ విగ్రహం సాగింది. అనంతరం పార్టీ నాయకులు, కార్యకర్తలు పట్టణంలోని ప్రధాన వీధుల గుండా ప్రచార భేరి ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఇంటింటికీ వెళ్లి ప్రచారం చేశారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు సత్యనారాయణ, పట్టణ కార్యదర్శి కె.తవిటినాయుడు, పెంకి అప్పారావు, నాయకులు పాల్గొన్నారు.

తణుకురూరల్ : భారత రాజ్యాంగాన్ని రక్షించుకోవాలని సిపిఎం, సిపిఐ పట్టణ కార్యదర్శులు పివి ప్రతాప్, బొద్దాని నాగరాజు అన్నారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా ఎన్‌టిఆర్ పార్కు వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి వారు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ప్రచార భేరిని ప్రారంభించి అరుంధతి పేటలో ప్రచార కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు గార రంగారావు, కామన మునిస్వామి, వీర్రాజు, శింగులూరి సత్యనారాయణ, సిపిఐ బొద్దాని మురళి పాల్గొన్నారు.

పెనుమంట్ర : బిజెపి ప్రజావ్యతిరేక విధానాలను నిరసిస్తూ ప్రచార భేరి కార్యక్రమం పెనుమంట్రలో సిపిఎం ఆధ్వర్యంలో శుక్రవారం ప్రారంభమైంది. ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకుడు ఆకుల హరే రామ్, మండల కార్యదర్శి కూసంపూడి సుబ్బరాజు, మండల కమిటీ సభ్యులు చింతపల్లి లక్ష్మికుమారి, కేతా.పద్మజ, కోడే శ్రీనివాస్‌ప్రసాద్, బి.విజయకుమార్, కంజు వెంకటేశ్వరరావు, గంటి ఆంజనేయులు, కొప్పిశెట్టి హేమంత్, కె.హనుమంతు పాల్గొన్నారు.

అత్తిలి : వామపక్షాల ఆధ్వర్యంలో చేపట్టిన దేశవ్యాప్త ప్రచార భేరి కార్యక్రమం మండలంలో మంచిలి గ్రామంలో శుక్రవారం ప్రారంభమైంది. అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కేతా గోపాలన్, నేతలు ఎం.ఆంజనేయులు పూలమాలలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంచిలిలో ఇంటింటికీ వెళ్లి ప్రచారం నిర్వహించారు. కరపత్రాలు పంచుతూ కేంద్ర ప్రభుత్వం వైఖరిని వివరించారు. ఆయా పేటల్లో జరిగిన సభలలో వారు మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వ అరాచక పాలనను ప్రజలు ఇక ఎంత మాత్రమూ సహించబోరని తెలిపారు. కార్యక్రమంలో దొంగ సాంబమూర్తి, కె.ధర్మేంద్ర, బొట అప్పారావు, మాండ్రు మాక సురేష్, కేతా నరసింహమూర్తి, కనకం, పి.సత్యనారాయణ పాల్గొన్నారు.

తాడేపల్లిగూడెం : బిజెపి ప్రజావ్యతిరేక, మతోన్మాద విధానాల నుంచి దేశాన్ని కాపాడుకుందామని సిపిఎం పట్టణ కార్యదర్శి కర్రి నాగేశ్వరరావు, సిపిఐ పట్టణ కార్యదర్శి మండల నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. ఈ నెల 14 నుండి 21వ తేదీ వరకూ వామపక్షాల ఆధ్వర్యంలో జరిగే ప్రచార భేరి కార్యక్రమాన్ని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ప్రధాని మోడీ దేశాన్ని కార్పొరేట్లకు కారు చౌకగా కట్టబెడుతున్నారని విమర్శించారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం పూర్తిగా ప్రజాస్వామ్యానికి వ్యతిరేకంగా పనిచేస్తోందని విమర్శించారు. ప్రచార భేరిలో పట్టణ ప్రజలంతా పాల్గొని బిజెపి ప్రజావ్యతిరేక విధానాలను ఎండగట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కరెడ్ల రామకృష్ణ, జవ్వాది శ్రీను, శిద్దిరెడ్డి శేషుబాబు, మడకా రాజు, పోతు శ్రీను, అల్లం రాము, దాస్యం రాము పాల్గొన్నారు.

ఉండి : మతతత్వ పార్టీ నుంచి దేశాన్ని కాపాడాలని, ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న కేంద్ర ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పాలని రైతులు, కార్మికులు, ప్రజలకు సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జెఎన్‌వి గోపాలన్ పిలుపునిచ్చారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా చెరుకువాడలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించి ప్రచార భేరిని ప్రారంభించారు. ఈ సందర్భంగా గోపాలన్ మాట్లాడుతూ ఈ నెల 30వ తేదీ వరకూ సిపిఎం ప్రచార భేరి నిర్వహించి కేంద్ర ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు తెలియజేసేలా కరపత్రాలను పంపిణీ చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి ధనికొండ శ్రీనివాస్, నాయకులు చీరల శేషు, చీరల శ్రీనివాస్, నిమ్మితి కిషోర్, కొట్టాడ వెంకటేశ్వరరావు, రామకూరి వెంకటరత్నం పాల్గొన్నారు.



తణుకులో..

పెనుగొండ : వామపక్షాల ఆధ్వర్యంలో చేపట్టిన ప్రచార భేరి కార్యక్రమం పెనుగొండలో శుక్రవారం ప్రారంభమైంది. ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ప్రచార భేరి కార్యక్రమాన్ని నేతలు ప్రారంభించారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి ఎస్.వెంకటేశ్వరరావు మాట్లాడారు. కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు షేక్ పాదుషా, నాగిశెట్టి గంగారావు, బొల్లోజు నేతాజీ, రాజమహేంద్రవరపు వెంకటేష్, గెద్దాడ శ్రీను పాల్గొన్నారు.

కాళ్ల : బిజెపి నుంచి దేశాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని సిపిఎం మండల కార్యదర్శి గొర్ల రామకృష్ణ తెలిపారు. సిపిఎం ఆధ్వర్యంలో కొత్తపేట అంబేద్కర్ విగ్రహానికి గరికముక్కల ఆజమ్మ నివాళులర్పించి పూలమాలవేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా పార్టీ మండల కార్యదర్శి గొర్ల రామకృష్ణ మాట్లాడుతూ కార్యక్రమంలో మండా సూరిబాబు, తిరుమాని శ్రీను, పుచ్చకాయల వజ్రమ్మ, షాట్ల ఏసురత్నం, బాతు రామస్వామి పాల్గొన్నారు.

ఆచంట : దేశంలోని పేద ప్రజల జీవితాలను దుర్భరం చేసిన కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వాన్ని దేశ ప్రజలంతా తక్షణం గద్దె దించాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కె.రాజారామ్మోహన్ రాయ్ పిలుపునిచ్చారు. సిపిఎం, సిపిఐ ఆధ్వర్యంలో మోటార్ సైకిల్ ప్రచార బేరి యాత్రను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆచంట పెద్దపేట, అరుంధతి పేటలో రామ్మోహన్ రాయ్, సిర్రా నరసింహ మూర్తులు, నేతలు అంబేద్కర్, జగ్జీవన్‌రామ్ విగ్రహాలకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాజా రామ్మోహన్ రాయ్ మాట్లాడుతూ 2014 ఎన్నికల్లో మోడీ ఇచ్చిన హామీ ఇంతవరకు నేరవేర్చలేదన్నారు. ఈ నెల 14 నుంచి 30వ తేదీ వరకూ చేపట్టనున్న ప్రచార భేరి యాత్రను జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు మోహన్, కారిపిల్లి రాజు, గుత్తుల రంగారావు, తోటపల్లి సత్యన్నారాయణ, ఇందుకూరి సూర్యనారాయణ రాజు, బొర్రా ధర్మారావు, తలుపూరి బుల్లబ్బాయి, వాసా రామ్మోహన్‌రావు పాల్గొన్నారు.

పాలకోడేరు : మతోన్మాద బిజెపి సమాజంలో విభిన్న వర్గాల మధ్య చిచ్చు రేపుతోందని, రాబోయే ఎన్నికల్లో బిజెపిని సాగనంపాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జెఎన్‌వి గోపాలన్ పిలుపునిచ్చారు. శృంగవృక్షంలో ప్రచార భేరి కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించి మాట్లాడారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదా వెంటనే ప్రకటించాలని గోపాలన్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి అసిరియ్య, పళ్లెం భీమన్న, కోటికల పూడి శ్రీనివాస్, బాబ్జీ, మాజీ ఎంపిటిసి అసిరయ్య పాల్గొన్నారు.



తాడేపల్లిగూడెంలో..



నరసాపురంలో..



అత్తిలిలో..





అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న శాసన మండలి ఛైర్మన్ మోషేనురాజు, కలెక్టర్ ప్రశాంతి

మహా మేధావి అంబేద్కర్

శాసనమండలి ఛైర్మన్ మోషేనురాజు

కలెక్టరేట్లో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

ప్రజాశక్తి - భీమవరం

దేశ భవిష్యత్తును నిర్ణయించిన గొప్ప నేత, మహా మేధావి అంబేద్కర్ అని శాసనమండలి ఛైర్మన్ కొయ్యే మోషేనురాజు అన్నారు. భీమవరం కలెక్టరేట్లో అంబేద్కర్ 132వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి శాసనమండలి ఛైర్మన్ ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడుతూ దార్శనికుడు అంబేద్కర్ అని తెలిపారు. ఎన్ని కష్టాలు, నష్టాలు, ఇబ్బందులు ఎదురైనా పట్టుదలతో చదువుకొని దేశం కోసం, దేశంలో అసమానతలపై ఆయన అలుపెరుగని పోరాటం చేశారన్నారు. మహిళల విద్య కోసం ఆయన పోరాడారని, మహిళలు అన్ని రంగాల్లో సమానంగా ఉండాలని ఆయన ఎంతో కృషి చేశారన్నారు. ఉద్యోగులకు పని గంటలు 8 గంటలుగా నిర్ణయించారని, అంతకు ముందు 12 గంటలు ఉండేవని తెలిపారు. జిల్లా కలెక్టరు పి.ప్రశాంతి మాట్లాడుతూ అంబేద్కర్ ఒక వ్యక్తి కాదని, శక్తి అని తెలిపారు. అంబేద్కర్ జీవితం ఒక పుస్తకం లాంటిదని తెలిపారు. దేశంలో కుల వ్యవస్థపై పోరాడారన్నారు. జిల్లా ఎస్‌పి యు.రవిప్రకాష్ మాట్లాడుతూ సమాజంలోని అసమానతలను తొలగించేందుకు అంబేద్కర్ పోరాడారని, ప్రతి ఒక్కరూ చదువుకోవాలని పిలుపునిచ్చారని తెలిపారు. ఇన్‌ఛార్జి జాయింటు కలెక్టరు ఎం.సూర్యతేజ మాట్లాడుతూ అంబేద్కర్ సోషల్ రిఫార్మెరని దేశ గమనాన్ని నిర్ణయించే వ్యక్తి అని సామాజిక మార్పు కోసం ఆనాడే కృషి చేశారని తెలిపారు. కార్యక్రమంలో డిఆర్‌ఒ కె.కృష్ణవేణి, అడిషనల్ ఎస్‌పి సుబ్బరాజు, రాష్ట్ర సంచార జాతుల కార్పొరేషన్ ఛైర్మన్ పెంద్ర వీరన్న, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి శోభారాణి, ఆర్‌డిఒ దాసి రాజు, డిఎస్‌పి బి.శ్రీనాథ్ పాల్గొన్నారు.


తణుకు : అంబేద్కర్ జయంతి సందర్భంగా రాష్ట్ర పౌర సరఫరాల శాఖా మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రాజ్యాంగ స్ఫూర్తి దాత అంబేద్కర్‌ను అందరూ ఆదర్శంగా తీసుకోవాన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర బిసి కార్పొరేషన్ ఛైర్మన్ గుబ్బల తమ్మయ్య, వైసిపి పట్టణ అధ్యక్షులు మంగనసూర్య పాల్గొన్నారు. టిడిపి ఆధ్వర్యంలో మాజీ ఎంఎల్‌ఎ ఆరిమిల్లి రాధాకృష్ణ నివాళులర్పించారు.

నరసాపురం రూరల్ : మహనీయుల జీవిత చరిత్రను ఆదర్శంగా తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్‌విప్ ముదునూరి. ప్రసాదరాజు అన్నారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా స్థానిక అంబేద్కర్ సెంటర్లోని ఆయన విగ్రహానికి, క్యాంపు కార్యాలయంలోని చిత్రపటానికి పూలమాలలు వేసి ముదునూరి ప్రసాదరాజు నివాళులర్పించారు. ఈ సందర్భంగా నిర్వహించిన ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడారు. నిరు పేదల ఆశా జ్యోతి, మహా మేధావి అంబేద్కర్ అన్నారు. అంటరానితనం నిర్మూలన లేకుండా దేశ ప్రగతి సాధ్యపడదని ఆయన విశ్వశించారని తెలిపారు. అంబేద్కర్ ఆశయ సాధనకు యువత కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కనీస వేతనాల సలహా కమిటీ ఛైర్ పర్సన్ బర్రె లీలా శంకర్, మున్సిపల్ ఛైర్ పర్సన్ బర్రి శ్రీవెంకట రమణ జయరాజు, నేతలు పాల్గొన్నారు.

పెనుమంట్ర : అంబేద్కర్ జయంతి సందర్భంగా కెవిపిఎస్ ఆధ్వర్యంలో పెనుమంట్రలో ఆటల పోటీలు నిర్వహించారు. ముందుగా హైస్కూల్లో గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించి అనంతరం గ్రామ సర్పంచి తాడిపత్రి ప్రియాంక వాలీబాల్ పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచి తాడపత్రి ప్రియాంక మాట్లాడుతూ కెవిపిఎస్ నిర్వహిస్తున్న ఆటలపోటీలు యువత భవిష్యత్తుకు మార్గదర్శాన్ని తెస్తుందన్నారు. అనంతరం కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు బత్తుల విజయకుమార్ మాట్లాడారు. కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి చింతపల్లి మావో, జిల్లా నాయకులు కె.ప్రమోద్, దేవా డిడాని, ఎన్.రత్నరాజు పాల్గొన్నారు.

గణపవరం : అంబేద్కర్ జీవితం నేటితరానికి ఆదర్శమని ఎంఎల్‌ఎ పుప్పాల వాసుబాబు తెలిపారు. స్థానిక మార్కెట్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి ఆయన పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మండల వైసిపి నాయకులు పాల్గొన్నారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా డిగ్రీ కాలేజీ విద్యార్థులు, సిబ్బంది ర్యాలీ నిర్వహించారు. అనంతరం పేదలకు పండ్లు పంపిణీ చేశారు.

తాడేపల్లిగూడెం : అంబేద్కర్ స్ఫూర్తితో పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతే లక్ష్యంగా రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాలన సాగిస్తున్నారని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ అన్నారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా స్థానిక పోలీస్ ఐలాండ్ సెంటర్లోని అంబేద్కర్ విగ్రహానికి కొట్టు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. అంబేద్కర్ అందరూ చదువుకోవాలని, అసమానతలు లేని సమాజం ఏర్పడాలని కోరుకున్నారన్నారు. కార్యక్రమంలో వైసిపి జిల్లా అధికార ప్రతినిధి ముప్పిడి సంపత్ కుమార్, ప్రముఖ న్యాయవాది అద్దంకి విజయరత్నం, తెన్నేటి జగ్జీవన్, రాపాక వెంకటేశ్వరావు మాట్లాడారు.



పాలకొల్లులో అంబేద్కర్‌కు నివాళులర్పిస్తున్న విఆర్‌ఎలు

విఆర్‌ఎల సమస్యలు పరిష్కరించాలి

అంబేద్కర్ విగ్రహాలకు వినతిపత్రాలు అందజేత

ప్రజాశక్తి - ఆచంట

విఆర్‌ఎలకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని విఆర్‌ఎల సంఘం మండల అధ్యక్షులు తలుపురి ముత్యాలరావు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆచంట పెద్దపేటలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటర్మీడియట్ స్థాయి నుంచి ప్రమోషన్ కల్పించాలని కోరారు. నామినీగా పనిచేస్తున్న విఆర్‌ఎల కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. తక్షణం ప్రభుత్వం స్పందించి సమస్యలు పరిష్కరించాలని, లేనిపక్షంలో వివిధ రూపాల్లో ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో వెంకట్రావు, సాయిరాం, శ్రీనివాస్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

పాలకొల్లు : విఆర్‌ఎలకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని నరసాపురం డివిజన్‌లోని విఆర్‌ఎలు అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం సమర్పించారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా పాలకొల్లు, యలమంచిలి, పోడూరు మండలాలకు చెందిన విఆర్‌ఎలు పాలకొల్లు అంబేద్కర్ విగ్రహం వద్ద నినాదాలు చేశారు. కార్యక్రమంలో విఆర్‌ఎల నర్సాపురం డివిజన్ సంఘం అధ్యక్షులు మోటూరి మోషే, పాలకొల్లు మండల అధ్యక్ష కార్యదర్శులు టి.గోవిందరావు, టి.వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

ఉండి : తమకు ప్రభుత్వం రూ.26 వేల కనీస వేతనం ఇవ్వాలని డిమాండ్ చేస్తూ స్థానిక ఎన్‌ఆర్‌పి అగ్రహారంలోని అంబేద్కర్ విగ్రహానికి విఆర్‌ఎలు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా విఆర్‌ఎ జిల్లా నాయకులు పిల్లి సుబ్బారావు మాట్లాడారు. కార్యక్రమంలో విఆర్‌ఎలు ముత్యాలపల్లి గణేష్, యేసు రత్నం, ప్రసాద్, గోపాలకృష్ణ, నాగరాజు పాల్గొన్నారు.

తాడేపల్లిగూడెం: విఆర్‌ఎల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ విఆర్‌ఎ సంఘం ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి కర్రి నాగేశ్వరరావు మాట్లాడుతూ విఆర్‌ఎలకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తాడేపల్లిగూడెం, పెంటపాడు, గణపవరం మండలాలకు చెందిన విఆర్‌ఎలు గుమ్మళ్ల వెంకటేశ్వరరావు, నక్కా సుబ్బారావు, వి.వెంకట్రావు, పి.శ్రీనివాస్, నర్సయ్య, తాతారావు, ధనరాజ్, సువర్ణరాజు పాల్గొన్నారు.

తణుకురూరల్ : విఆర్‌ఎలకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని సిఐటియు జిల్లా కార్యదర్శి పివి.ప్రతాప్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక ఎన్‌టిఆర్ పార్కు వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్ద తణుకు, అత్తిలి, ఇరగవరం మండలాలకు చెందిన విఆర్‌ఎలు అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ప్రతాప్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 26 వేల మంది గ్రామ రెవెన్యూ సహాయకులు పనిచేస్తున్నారన్నారు. నిలుపుదల చేసిన టిఎ, డిఎ తిరిగి చెల్లించి కొనసాగించాలన్నారు. ఈ కార్యక్రమంలో విఆర్‌ఎల సంఘం జిల్లా అధ్యక్షులు బి.గణేష్, ఎం.బలరాం, ఎ.మల్లయ్య, సిహెచ్ రాము పాల్గొన్నారు.


జెడ్‌పిటిసితో మాట్లాడుతున్న మహిళలు

తాగునీటి సమస్యను పరిష్కరించాలని
కొమ్ముచిక్కాల పంచాయతీ కార్యాలయం ముట్టడి

ప్రజాశక్తి - పోడూరు

తాగునీటి సమస్యను పరిష్కరించాలని కోరుతూ కొమ్ముచిక్కాల గ్రామంలోని అరుంధతిపేటకు చెందిన మహిళలు కొమ్ముచిక్కాల పంచాయతీ కార్యాలయాన్ని శుక్రవారం ముట్టడించారు. జెడ్‌పిటిసి గుంటూరి పెద్దిరాజు అక్కడికి చేరుకొని మహిళలతో మాట్లాడారు. ఈ సందర్భంగా మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు. ఏడాదిగా కుళాయిలు రాకపోవడంతో గుక్కెడు తాగునీటి కోసం కిలోమీటరు దూరం వెళ్లి తెచ్చుకుంటున్నారమని తెలిపారు. సమస్యను పరిష్కరించాలని కోరారు. స్పందించిన జెడ్‌పిటిసి పెద్దిరాజు పంచాయతీ కార్యదర్శి పి.శ్రీనివాస్‌తో మాట్లాడి వారం రోజుల్లో తాగునీటి సమస్యను పరిష్కరించాలని, లేకుంటే పంచాయతీ కార్యాలయానికి మహిళలంతా కలిసితాళం వేస్తామని హెచ్చరించారు. అవసరమైతే జిల్లా కలెక్టరేట్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించడానికి మహిళలు అంతా సిద్ధంగా ఉన్నారని హెచ్చరించారు.

అగ్నిప్రమాదాల పట్ల అవగాహనుండాలి

ప్రజాశక్తి - పాలకొల్లు

ప్రజలు అగ్ని ప్రమాదాల పట్ల అవగాహన కలిగి ఉండాలని నరసాపురం సబ్ కలెక్టర్ ఎం.సూర్య తేజ చెప్పారు. అగ్నిమాపక వారోత్సవాల ప్రారంభం సందర్భంగా శుక్రవారం పాలకొల్లు అగ్నిమాపక కేంద్రాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం ఎలక్ట్రానిక్ వస్తువులు వాడకం పెరగడం వల్ల షార్ట్ సర్క్యూట్ అయి ప్రమాదాలు జరుగుతున్నాయని చెప్పారు. అగ్ని ప్రమాదాల నివారణ కర పత్రాలను ఆయన విడుదల చేశారు. సిబ్బంది ప్రజలకు అగ్ని ప్రమాదాల పట్ల అవగాహన కల్పించారు.

తాడేపల్లిగూడెం: స్థానిక అగ్నిమాపక కేంద్రాధికారి గణేశ్న వెంకట రామారావు ఆధ్వర్యంలో అగ్నిమాపక వారోత్సవాలు శుక్రవారం ప్రారంభించారు. ఈ వారోత్సవాలు ఈనెల 20వ తేదీ వరకూ జరుగుతాయని తెలిపారు. ప్రారంభోత్సవ కార్యక్రమానికి సిఐ నాగరాజు, ఎస్‌ఐలు రాజు, భద్రం ముఖ్యఅతిధులుగా విచ్చేసి అగ్నిమాపక జెండాను ఆవిష్కరించి, కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అగ్నిమాపక అధికారి మాట్లాడారు. అనంతరం ప్రజలకు అగ్ని ప్రమాదాలపై అవగాహన కల్పించారు.

బాధితులకు జనసేన సాయం

ప్రజాశక్తి - ఆచంట

ఆచంట వేమవరంలో ఇటీవల జరిగిన అగ్ని ప్రమాదంలో సర్వం కోల్పోయిన కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని జనసేన ఆచంట నియోజకవర్గ ఇన్‌ఛార్జి చేగొండి సూర్య ప్రకాశరావు డిమాండ్ చేశారు. ఆచంట వేమవరం కొండేటి ముసలయ్యకు చెందిన తాటాకిల్లు విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో దగ్ధమైన విషయం విజేతమే. ఈ సందర్భంగా శుక్రవారం బాధితులకు చేగొండి సూర్యప్రకాష్ ఆర్థిక సహాయం అందజేశారు. అలాగే పార్టీ మండల నాయకులు, కార్యకర్తలు బియ్యం, కూరగాయలు, వంట సామగ్రి, దుప్పట్లు, బట్టలు అందజేశారు. కార్యక్రమంలో జవ్వాది బాలాజీ శ్రీనివాస్, ఆచంట మండల అధ్యక్షులు, మండల నాయకులు పాల్గొన్నారు.

సీనియర్ ఆర్‌ఎంపి తిరుపతిరావు మృతి

ప్రజాశక్తి - ఉండి

సీనియర్ ఆర్‌ఎంపీగా హోమియో వైద్యం అందిస్తున్న రామాన తిరుపతిరావు (72) శుక్రవారం తెల్లవారుజామున మృతి చెందారు. ఆయనకు భార్య, ముగ్గురు కుమారులు, నలుగురు కుమార్తెలు ఉన్నారు. వైసిపి ఆవిర్భావం తర్వాత జగన్మోహన్ రెడ్డి ఆశయాలు నచ్చి పార్టీలో చేరారు. కరోనా సమయంలో ప్రతి ఒక్కరికీ వైద్యం అందించి ఎంతోమంది ప్రాణాలు కాపాడారు. ఆయన మరణంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. తిరుపతిరావు మృతికి పార్వతీ సమేత చెన్న మల్లేశ్వరస్వామి ఆలయ అభివృద్ధి కమిటీ, అర్చకులు సంతాపం తెలిపారు.

ట్రస్టు ద్వారా మరిన్ని సేవలు

ప్రజాశక్తి - కాళ్ల

డాక్టర్ బిఆర్.అంబేద్కర్‌ను స్ఫూర్తిగా తీసుకుని, ఆయన ఆశయాలకు అనుగుణంగా పేదలకు మరిన్ని సేవలందించాలని జయభేరి ఛారిటబుల్ ట్రస్టు ప్రతినిధి ఎం.దీపక్ అన్నారు. స్థానిక జయభేరి చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో శుక్రవారం భీమవరం బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎంవి.రమణరావును ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వెంకటరమణరావు మాట్లాడుతూ అంబేద్కర్ జయంతి రోజున సత్కరించడం మరిచిపోలేనన్నారు. గ్రామంలో ఎవరికి ఏ సమస్య వచ్చినా ఉచితంగా న్యాయ సలహాలు అందిస్తామన్నారు.

'టిడిపి విజయం ఖాయం'

ప్రజాశక్తి - మొగల్తూరు

రానున్న ఎన్నికల్లో టిడిపి విజయం సాధించడం ఖాయమని పార్టీ నరసాపురం నియోజకవర్గ ఇన్‌ఛార్జి పొత్తూరు రామరాజు దీమా వ్యక్తం చేశారు. మొగల్తూరులోని రామలబందు గురువు పల్లవ పాలెంలో రాష్ట్రానికి ఇదేం ఖర్మ కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రజలతో మాట్లాడారు. ప్రస్తుత ప్రభుత్వ పాలనలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం ఇంటింటికీ వెళ్లి కరపత్రాలు అందజేశారు.

ఘనంగా జగ్జీవన్‌రామ్ జయంతి

ప్రజాశక్తి - పెనుమంట్ర

మార్టేరు వ్యవసాయ పరిశోధన సంస్థ, వ్యవసాయ పాలిటెక్నిక్‌లలో స్వాతంత్ర్య సమర యోధుడు, సంఘ సంస్కర్త, రాజకీయవేత్త బాబూ జగ్జీవన్‌రామ్ జయంతిని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వైస్ ప్రిన్సిపల్, ప్రధాన శాస్త్రవేత్త(అగ్రనామి) డాక్టర్ కెఎం.దక్షిణామూర్తి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. బాబూజగ్జీవన్‌రామ్ చిత్ర పటానికి నివాళులర్పించారు.

16న ఇండియన్ డిజటల్ స్కూల్ వార్షికోత్సవం

ప్రజాశక్తి - గణపవరం

మండలంలోని సరిపల్లిలో ఉన్న ఇండియన్ డిజిటల్ స్కూల్ వార్షికోత్సవం ఈ నెల 16వ తేదీన స్కూలు ఆవరణలో నిర్వహించనున్నట్లు స్కూలు డైరెక్టర్ జివి.ప్రసాద్ తెలిపారు. వార్షికోత్సవానికి కలెక్టర్ పి.ప్రశాంతి, ఎస్‌పి యు.రవిప్రకాష్, ఎంఎల్‌ఎ పుప్పాల శ్రీనివాసరావు(వాసుబాబు) హాజరవుతారని తెలిపారు.

కార్మికులు వెల్ఫేర్ బోర్డు సభ్యులుగా చేరాలి

తాడేపల్లిగూడెం : భవన నిర్మాణ కార్మికులందరూ వెల్ఫేర్ బోర్డులో సభ్యులుగా చేరాలని ఎఐటియుసి రాష్ట్ర ఉపాధ్యక్షుడు డి.సోమసుందర్ కోరారు. వెల్ఫేర్ బోర్డులో చేరిన కార్మికులకు సభ్యత్వ కార్డుల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సిపాయిపేట భవననిర్మాణ కార్మిక సంఘం కార్యాలయంలో శుక్రవారం ఏరియా తాపీ, వడ్రంగి, సెంట్రింగ్, రాడ్ బెండింగ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు పడాల శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో డి.సోమసుందర్ మాట్లాడారు.

రసాభసగా గ్రామసభ

ప్రజాశక్తి - పెనుమంట్ర

పొలమూరు గ్రామసభలో సచివాలయ ఉద్యోగులపై కొంతమంది వ్యక్తులు దుర్భాషలాడి, దురుసుగా ప్రవర్తించారని పంచాయతీ కార్యదర్శి ఎస్.మోహన్‌రావు ఆవేదన వ్యక్తం చేశారు. మండలంలోని పొలమూరు గ్రామసభ శుక్రవారం నిర్వహించారు. ఈ సభలో సభ్యులు అడిగిన ప్రశ్నలకు పంచాయతీ కార్యదర్శి సమాధానం ఇస్తున్నారు. గత మూడేళ్ల లావాదేవీలకు సంబంధించిన వివరాలను పంచాయతీ కార్యదర్శి వివరిస్తున్నారు. ఈ క్రమంలో గ్రామానికి చెందిన ఏలేటి అనిల్‌కుమార్, పాలపర్తి లక్ష్మణరావు, తోరం వెంకన్న, కలిదిండి శిరీష్ రాజు సచివాలయ ఉద్యోగులపై దుర్భషలాడారని పంచాయతీ కార్యదర్శి ఆవేదన వ్యక్తం చేశారు. మహిళా పోలీసులతో, పంచాయతీ సర్పంచి కాకర రాజేశ్వరరావుతో ఏకవచనంతో దుర్భాషలాడినట్లు చెప్పారు. ఇదంతా వీడియో తీస్తున్న మహిళాపోలీస్ వద్ద నుంచి సెల్‌ఫోన్ లాక్కుని అంతుచూస్తామని హెచ్చరించారని తెలిపారు. ఈ నేపథ్యంలో ఈ నెల 17వ తేదీన పంచాయతీ కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమం చేపట్టనున్నట్లు తెలిపారు.

తాగునీటి వనరులను పరిరక్షించాలి

చెరువు తవ్వకాల అనుమతులు నిలుపుదల చేయాలి - పంచాయతీ తీర్మానం చేయాలని గ్రామస్తుల వినతి

ప్రజాశక్తి - కాళ్ల

ఏలూరుపాడు గ్రామంలో ఆక్వా సాగుతో తాగునీటి వనరులను కలుషితం కాకుండా పరిరక్షించాలని, ఆక్వా చెరువులు తవ్వకాలు వద్దంటూ పంచాయతీ తీర్మానం చేయాలని గ్రామస్తులు వేడుకుంటున్నారు. ఏలూరుపాడు గ్రామ పంచాయతీ పాలకవర్గం వెంటనే స్పందించాలని శుక్రవారం అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలిపి వినతిపత్రం సమర్పించారు తొలుత ఏలూరుపాడు గ్రామ పంచాయతీ కార్యాలయంలో గ్రామ సర్పంచి భూపతిరాజు వెంకట జగ్గరాజు అధ్యక్షతన శుక్రవారం గ్రామ సభ నిర్వహించారు. ఈ గ్రామ సభలో గ్రామస్తులు పలు సమస్యలను సభ దృష్టికి తీసుకొచ్చారు. ఆక్వా చెరువులు తవ్వకాల వల్ల, ఫ్యాక్టరీ ఏర్పాటుతో పంట కాలువలు, మంచినీటి చెరువులు కలుషితం కాకుండా కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని గ్రామస్తులు సభలో ప్రస్తావించారు. తాగునీటి చెరువును అనుకుని ఉన్న వ్యవసాయ భూముల్లో చేపల చెరువులు తవ్వుకునే పర్మిషన్లు వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. చెరువు గట్లను పటిష్ట పరచాలన్నారు. సమస్యలు పరిష్కరించాలని గ్రామస్తులు సర్పంచి భూపతి రాజు వెంకట జగ్గరాజుకు, గ్రామ కార్యదర్శి మోహినికు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి చిన్నపరపు రాంబాబు, రాష్ట్ర రైతు కార్యచరణ సమితి ట్రెజరర్ మంతెన వెంకట రవివర్మ, నల్లగచ్చు నాగార్జున, నిమ్మకాయల సాయి పాల్గొన్నారు.


వినతిపత్రం అందిస్తున్న ఏలూరుపాడు గ్రామస్తులు

పెదపుల్లేరులో గ్రామసభ

ప్రజాశక్తి - ఉండి

అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని మండలంలోని ఉండి, ఎండగండి, చిన్నపుల్లేరు, పెదపుల్లేరు, మహదేవపట్నం తదితర గ్రామాల్లో శుక్రవారం గ్రామ సభలు నిర్వహించారు. పెద్దపుల్లేరులో నిర్వహించిన గ్రామసభలో తొలుత గ్రామ పంచాయతీ సర్పంచి కరణం పార్వతి వెంకటేశ్వరరావు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం జరిగిన సభలో గ్రామంలోని ప్రధాన సమస్యలైన తాగునీరు, డ్రెయినేజీ తదితర సమస్యలపై దృష్టి సారించాలని గ్రామస్తులు పాలకవర్గానికి తెలియజేశారు. వీధి కుక్కల బెడద ఎక్కువగా ఉందని, వాటిని నిర్మూలించాలని కొంతమంది సర్పంచి దృష్టికి తెచ్చారు. దీనిపై సర్పంచి మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి శుద్ధ జలాలు అందించాలని ఉద్దేశంతో కొంతకాలంగా తాగునీటి చెరువును బాగు చేయించి ఫిల్టర్ బెడ్లలో ఎప్పటికప్పుడు ఇసుక మారుస్తున్నామని తెలియజేశారు. అనంతరం గర్భిణులకు సామూహిక సీమంతం చేశారు. కార్యక్రమంలో గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులు, గ్రామ కార్యదర్శి శివాజీ, సచివాలయ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

మొగల్తూరులో రక్తదాన శిబిరాలు

ప్రజాశక్తి - మొగల్తూరు

మొగల్తూరులోని నెంబర్ వన్ పాఠశాలలో, రామాలయ వీధిలోని టిఆర్‌కెకార్ బజార్ వద్ద శుక్రవారం రక్తదాన శిబిరాలు నిర్వహించారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆనంద్ బ్లడ్ బ్యాంక్‌కు చెందిన వినోద్ సహకారంతో శిబిరాన్ని ఏర్పాటు చేశారు. 21 రోజులకోసారి రక్తం ఎక్కించుకొనే తలసేమియా చిన్నారుల కోసం రక్తదాన శిబిరం ఏర్పాటు చేశామని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో తణుకుల రామకృష్ణ, అద్దంకి గౌతమ్, ముత్యాలు దుర్గాప్రసాద్, నల్లి నాగరాజు పాల్గొన్నారు.

చింతలకోటిగరువులో అంబేద్కర్ విగ్రహం ఆవిష్కరణ


ప్రజాశక్తి - వీరవాసరం

విద్యతోనే సమానత్వాన్ని సాధించవచ్చని శాసన మండలి ఛైర్మన్ కొయ్యే మోషేనురాజు అన్నారు. చింతలకోటిగరువులో ఆదర్శ హరిజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహాన్ని మోషేనురాజు శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలకు సమానహక్కులు కల్పించిన మహానుభావుడు అంబేద్కర్ అన్నారు. అంబేద్కర్ ఏ ఒక్కరికో చెందినవాడు కాదని అందరివాడని తెలిపారు. కార్యక్రమంలో భీమవరం ఎఎంసి ఛైర్మన్ కోటిపల్లి బాబు, సర్పంచులు దాసరి మహాలక్ష్మి మాణిక్యాలరావు, ఎంపిటిసి కొల్లేపర శ్రీనివాసరావు, గెడ్డం భారతీభాస్కరావు పాల్గొన్నారు.

సిపిఎం ఆధ్వర్యంలో అంబేద్కర్‌కు వినతి

అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని పంచాయతీ నిధుల సమస్యను పరిష్కరించాలని కోరుతూ అఖిలపక్షం ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం సమర్పించారు. నేటి పాలకులు తమకు ఇష్టమైన రీతిలో రాజ్యాంగ హక్కులను తుంగలో తొక్కుతున్నారని నేతలు విమర్శించారు. ఆర్థిక సంఘం నిధులు వెంటనే పంచాయితీలకు జమచేయాలంటూ వినతి పత్రంలో పేర్కొన్నారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు జుత్తిగ నరసింహమూర్తి, పోతుల మృత్యంజయ, రెడ్డి రామారావు, తాళ్లూరి రాము, బి.సూర్యచంద్రరావు, కేతా జ్యోతిబసు, జనసేన మండల అధ్యక్షుడు గుండా రామకృష్ణ, ఎంపిపి వీరవల్లి దుర్గాభవాణి, టిడిపి నాయకులు వీరవల్లి చంద్రశేఖర్, రాయపల్లి వెంకట్ పాల్గొన్నారు.

ఘనంగా అంబేద్కర్ జయంతి



పెంటపాడులో...

ప్రజాశక్తి - పెంటపాడు రూరల్

డాక్టర్ బిఆర్.అంబేద్కర్ జయంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. పెంటపాడు ప్రజాసంఘాల కార్యాలయం నుంచి సిపిఎం బృందం ప్రదర్శనగా బయలుదేరి గాంధీ బొమ్మ సెంటర్లో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి సిపిఎం జిల్లా సెక్రటేరియట్ సభ్యులు చింతకాయల బాబురావు, మండల కార్యదర్శి చిర్ల పుల్లారెడ్డి, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు రంగారావు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కారక వెంకట్రావు, పెనగంటి దుర్గ, కొల్లి రామకృష్ణ, సత్తి శ్రీనివాస్‌రెడ్డి, సత్తి రాము, గిద్ద భద్రరావు పాల్గొన్నారు.

అత్తిలి : ఎంపిడిఓ పరిషత్ కార్యాలయంలో అంబేద్కర్ జయంతి ఎంపిడిఒ వివివిఎస్.రామారావు ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యాలయం వద్ద అంబేద్కర్ విగ్రహానికి ఎంపిపి ఎం.సూర్యారావు కార్యాలయం వద్ద అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు.

ఉండి : ఆరేడు, ఉనుదుర్రు, పాందువ్వ, యండగండి గ్రామాల్లో నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా డిసిసిబి ఛైర్మన్ పివిఎల్.నరసింహరాజు పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించి మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఎన్ఆర్‌పి అగ్రహారం గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి పొత్తూరి వెంకటేశ్వరరాజు, పార్టీ మండల అధ్యక్షులు కరిమెరక నాగరాజు, చెరుకువాడలో నిర్వహించిన కార్యక్రమంలో గ్రామ సర్పంచి కొండవీటి సాంబశివరావు, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జెఎన్‌వి.గోపాలన్, వెలువర్రు గ్రామంలో మాల మహానాడు నియోజకవర్గ అధ్యక్షులు చిగురుపాటి రాజేష్ పాల్గొని నివాళులర్పించారు. కెవిపిఎస్ మండల కార్యదర్శి మాదాసి గోపి ఆధ్వర్యంలో పాందువ్వలో ఘనంగా నిర్వహించి అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించి మాట్లాడారు.

పాలకొల్లు రూరల్ : మండల పరిషత్ కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి ఎంపిపి చిట్టూరి కనకలక్ష్మి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అరటకట్ల గ్రామంలో జెడ్‌పి ఛైర్మన్ కవురు శ్రీనివాస్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. లంకలకోడేరు పిహెచ్‌సి వద్ద డాక్టర్ నవ్య జీవన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం డాక్టర్ నవ్యజీవన్‌ను, పి.ఎలిజబెత్‌ను, ఎం.రాజకుమార్‌ను, కె.ప్రభాకర్‌ను సిబ్బంది సత్కరించారు.

గణపవరం : గణపవరం పంచాయతీ వద్ద నిర్వహించిన సభలో అంబేద్కర్ చిత్రపటానికి మండల ఉపాధ్యక్షురాలు సలాది రత్నదుర్గాకుమారి, గ్రామ సర్పంచి మూల అలంకారం పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యదర్శి డిఎస్ఆర్.ప్రసాద్ మాట్లాడారు. గణపవరం మార్కెట్ వద్ద టిడిపి ఆధ్వర్యంలో, ఎస్.కొండేపాడులో గ్రామసర్పంచి వరలక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించారు. కెవిపిఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎంపిపి దండు వెంకట రామరాజు మాట్లాడారు.

తాడేపల్లిగూడెం : నవాబుపాలెంలో అంబేద్కర్ విగ్రహానికి వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు కండెల్లి సోమరాజు, కెవిపిఎస్ నాయకులు ఎం.భాస్కరరావు, స్కూలు ప్రధానోపాధ్యాయులు పుష్పరాజు, గ్రామ పెద్దలు మద్దుకూరి ధనరాజు, యువత పూలమాలలు వేసి నివాళులర్పించారు.

ఆచంట : మండలంలోని ఆచంట, కొడమంచిలి, పెదమల్లం, కోడేరు, కరుగోరుమిల్లి, కందరవల్లి, భీమలాపురం, వల్లూరు, వేమవరం, శేషమ్మచెరువు, అయోధ్య లంక గ్రామాల్లో అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించారు. పలు గ్రామాల్లో అన్న సమారాధన నిర్వహించారు.

ఆకివీడు : అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జెఎన్‌వి.గోపాలన్ సూచించారు. స్థానిక సిపిఎం కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి జిల్లా నాయకులు గోపాలన్, సత్యనారాయణ పూలమాల వేసి నివాళులర్పించారు.. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి కె.తవిటినాయుడు, నాయకులు పెంకి అప్పారావు, షేక్ వలి, డోకల లక్ష్మి, బి.వర్మ, డి.రవితేజ పాల్గొన్నారు. స్థానిక పెదపేటలోని అంబేద్కర్ విగ్రహానికి స్థానిక దళిత నాయకులతో కలిసి టిడిపి మండల అధ్యక్షులు మోటిపల్లి ప్రసాద్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. స్థానిక పాత బస్టాండ్ సెంటర్‌లో అంబేద్కర్ విగ్రహానికి జనసేన పార్టీ నియోజకవర్గ నాయకులు జుత్తిగ నాగరాజు పూలమాలవేసి అంజలి ఘటించారు.

అంబేద్కర్ విగ్రహావిష్కరణ


మండలంలోని చినకాపవరంలో ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహాన్ని వైసిపి నియోజకవర్గ కన్వీనర్ పివిఎల్.నరసింహరాజు శుక్రవారం ఆవిష్కరించారు.

వీరవాసరం : వీరవాసరం వైసిపి గ్రామ కార్యదర్శి నూకల కనకారావు ఆధ్వర్యంలో, రాయకుదురులో సర్పంచి గెడ్డంభారతీభాస్కరరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. రాయకుదురులో భీమవరం ఎఎంసి ఛైర్మన్ కోటిపల్లి బాబు ముఖ్యఅతిథిగా హాజరై అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళి అర్పించారు.

పాలకొల్లు: పట్టణంలో అంబేద్కర్ జయంతి సందర్భంగా పలు పార్టీల నేతలు అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎంఎల్ఎ నిమ్మల రామానాయుడు గాంధీబొమ్మ సెంటర్ వద్ద అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. జెడ్‌పి ఛైర్మన్ కౌరు శ్రీనివాస్ 10, 11 వార్డుల్లో జరిగిన కార్యక్రమాల్లో పాల్గొని అంబేద్కర్ విగ్రహాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. పలుచోట్ల జరిగిన కార్యక్రమాల్లో వైసిపి నేతలు చెల్లెం ఆనందప్రకాష్, గుణ్ణం నాగబాబు, యడ్ల తాతాజీ, నడపన గోవిందరాజులు ,చెన్ను విజయ్ పాల్గొన్నారు. కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు యడ్ల శివాజీ అంబేద్కర్‌కు నివాళులర్పించారు. మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షులు నల్లి రాజేష్, నన్నేటి పుష్పరాజ్, గుమ్మాపు సూర్య ప్రకాష్ ఆధ్వర్యంలో వేర్వేరుగా అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. రాజ్యాంగం కల్పించిన హక్కులతోపాటు రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయని ఆచంట మాజీ ఎంఎల్ఎ దిగుపాటి రాజగోపాల్ అన్నారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన అనంతరం ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో సిపిఎం నేతలు జవ్వాది శ్రీనివాస్, వలవల శ్రీరామమూర్తి, చల్లా సోమేశ్వరరావు, వై.అజయ్‌కుమార్, ఎస్.పురుషోత్తం, అజయ్ పాల్గొన్నారు

పోడూరు: మండలంలో ప్రతి గ్రామంలో అంబేద్కర్ జయంతి దళిత నాయకులు, వివిధ పార్టీల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సిపిఎం ఆధ్వర్యంలో తూర్పుపాలెం పంచాయతీ పరిధి ఆనందపేటలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమాల్లో జెడ్‌పిటిసి గుంటూరి పెద్దిరాజు, ఎంపిపి సబ్బితి సుమంగళి, సిపిఎం మండల కార్యదర్శి పిల్లి ప్రసాద్, నాయకులు పాల్గొన్నారు.

అంబేద్కర్ జయంతి సందర్భంగా మండలంలోని పెనుమదం నుండి మట్టపర్రు, బొల్లేటిగుంట, వేడంగి మీదుగా వేడంగిపాలెం వరకూ ఎంఎల్ఎ నిమ్మల రామానాయుడు ఆధ్వర్యంలో సామాజిక చైతన్య పాదయాత్ర నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ మంత్రి పీతల సుజాత తదితరులు పాల్గొన్నారు. చంద్రరాజు చెరువు గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహాన్ని జెడ్‌పిటిసి గుంటూరి పెద్దిరాజు, సర్పంచి సెట్టిబత్తుల సువర్ణరాజు చేతుల మీదుగా ఆవిష్కరించారు.


పాలకోడేరులో...

పాలకోడేరు : మనువాద మతోన్మాదంపై అంబేద్కర్ చేసిన పోరాటాన్ని కొనసాగించాల్సిన బాధ్యత ప్రతి పౌరునిపైనా ఉందని కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి కె.క్రాంతిబాబు పిలుపునిచ్చారు. శుక్రవారం కెవిపిఎస్ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి సందర్భంగా చిలుకూరు గ్రామం నుంచి గరగపర్రు అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా క్రాంతిబాబు మాట్లాడారు. అంబేద్కర్ ఆశయాలు, సిద్ధాంతాలను ప్రతిఒక్కరూ ఆచరించాలని డిసిసిబి ఛైర్మన్ పివిఎల్. నరసింహరాజు అన్నారు. అంబేద్కర్ జయంతి వేడుకలను శృంగవృక్షం రాయపేటలో నిర్వహించారు. గ్రామ ఉప సర్పంచి కలిదిండి ఆనందరాజు సహకారంతో నూతనంగా ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహాన్ని పివిఎల్ ఆవిష్కరించారు. విగ్రహ దాత ఆనందరాజును రాయపేట సంఘ పెద్దలు ఘనంగా సత్కరించారు. విస్సాకోడేరు సెయింట్ జాన్స్ పాఠశాలలో అంబేద్కర్ జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పరిషత్ కోఆప్షన్ సభ్యురాలు స్వర్ణలత 30 మంది వృద్ధులకు చీరలు పంపిణీ చేశారు.


కాళ్లలో....

కాళ్ల : అంబేద్కర్‌ను ఆదర్శంగా తీసుకుని విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకివీడు సిఐ గీతా రామకృష్ణ అన్నారు. ఏలూరుపాడు లో అంబేద్కర్ జయంతి వేడుకల్లో సిఐ ముఖ్యఅతిథిగా పాల్గొని కేక్ కట్ చేశారు. ఎపి బహుజన జెఎసి రాష్ట్ర అధ్యక్షులు కోన జోసెఫ్ ఆధ్వర్యంలో, కాళ్లకూరు గ్రామంలో, కాళ్ల పిహెచ్‌సి వద్ద రాష్ట్ర ఎస్‌సి, ఎస్‌టి, బిసి బహుజన సమాఖ్య అధ్యక్షులు సోడదాసి గంగయ్య ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలు నిర్వహించారు. జోసెఫ్ డాక్టర్ గులాబ్ రాజ్ కుమార్, ఎస్ఐ మూర్తిలను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచులు భూపతిరాజు జగ్గరాజు, సాదు శ్రీను శ్రీదేవి పాల్గొన్నారు.

యలమంచిలి : అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని మండలవ్యాప్తంగా సిపిఎం ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమాల్లో సిపిఎం మండల కార్యదర్శి కానేటి బాలరాజు, నాయకులు సుబ్బారావు, ఏడుకొండలు, ఆంజనేయులు, భాస్కరరావు, స్టాలిన్, పల్లి జార్జిబాబు పాల్గొన్నారు.

పెనుమంట్ర: పొలమూరులో అంబేద్కర్ జయంతి డివైఎఫ్ఐ, ఐద్వా ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఐద్వా ఆధ్వర్యంలో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి చింతపల్లి మావో మాట్లాడుతూ అంబేద్కర్ రాసిన రాజ్యాంగానికి ప్రస్తుతం బిజెపి ప్రభుత్వం తూట్లు పొడుస్తోందన్నారు. సంవత్సరానికి రెండు కోట్లు ఉద్యోగాలిస్తామన్నారని, ఆ హామీ ఏమైందని ప్రశ్నించారు. కార్యక్రమంలో నేతలు భారతి, ప్రమోద్, బాలల సంఘం పిల్లలు పాల్గొన్నారు.

మొగల్తూరు : పలు గ్రామాల్లో అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్థానిక గాంధీబొమ్మ సెంటర్‌లో అంబేద్కర్ విగ్రహానికి టిడిపి నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు గుబ్బల నాగరాజు, నేతలు పాలా గోపాలం, బస్వని ఏడుకొండలు, డోల్ల రత్నంరాజు పాల్గొన్నారు. పంచాయతీ పాలకవర్గ సభ్యులు పంచాయతీ కార్యాలయం నుండి గాంధీభవన్ సెంటర్‌కు ప్రదర్శనగా చేరుకుని విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.

తణుకురూరల్ : అంబేద్కర్ నేటి యువతకు స్ఫూర్తిదాయకులని ఎపి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బళ్ల చినవీరభద్రరావు అన్నారు. శుక్రవారం వేల్పూరులోని ప్రజాసంఘాల భవనంలో అంబేద్కర్ జయంతి సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం, బాలల సంఘం ఆధ్వర్యంలో ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

నరసాపురం రూరల్: అంబేద్కర్ జయంతి సందర్భంగా స్థానిక గర్ల్స్ హాస్టల్ నెంబర్.1లో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా హాస్టల్ వార్డెన్, ఎస్ఎఫ్ఐ నేత సన, పి.కుమారి పాల్గొన్నారు.

తాడేపల్లిగూడెం: సమాన హక్కుల కోసం పోరాడిన అంబేద్కర్‌ను ప్రతిఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని మసీదు సెంటర్ అంబేద్కర్ యూత్ సభ్యులు కోరారు. పట్టణంలోని మసీదు సెంటర్‌లో అంబేద్కర్ జయంతి జీడిగుంట హరిబాబు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ కార్యాలయంలో పేద మహిళలకు చీరలు, కూరగాయలు పంపిణీ చేశారు. అంబేద్కర్ సమాజానికి అందించిన సేవలు స్ఫూర్తిదాయకమయెపి నిట్ రిజిస్ట్రార్ డాక్టర్ పి.దినేష్‌శంకర్ రెడ్డి తెలిపారు. ఎపి నిట్ ఇన్‌ఛార్జి డైరెక్టర్ డాక్టర్ ఎం.ప్రమోద్ పడోలే ఆధ్వర్యంలో పరిపాలనా భవనం వద్ద అంబేద్కర్ జయంతి నిర్వహించారు. డీన్ అకడమిక్ డాక్టర్ టి.కురుమయ్య మాట్లాడగా గ్రంథాలయాధికారి డాక్టర్ కమలా మహంతి పాల్గొన్నారు. టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి వలవల మల్లికార్జునరావు (బాబ్జి) ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి నిర్వహించారు.

పారిశుధ్య కార్మికుల సమ్మె

ప్రజాశక్తి - పెనుగొండ

తమ సమస్యలు పరిష్కరించాలని, వేతనాలు పెంచాలని పెనుగొండ మేజర్ పంచాయతీ పారిశుధ్య కార్మికులు సమ్మెలోకి దిగారు. రెండు రోజుల నుంచి పనులు నిలిపివేశారు. తమకు రూ.18 వేతనం ఇవ్వాలని, పిఎఫ్, ఇఎస్ఐ గుర్తింపు కార్డులు ఇవ్వాలని, చనిపోయిన కార్మికులకు మట్టి ఖర్చుల కింద రూ.15 వేలు ఇవ్వాలని, ప్రతి నెల సబ్బులు, కొబ్బరినూనె, యూనీఫాం ఇవ్వాలని, ఐదో తేదీనాటికి వేతనాలు ఇవ్వాలని, వర్షాకాలం రెయిన్ దుస్తులు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

'మరలా వచ్చేది జగన్ ప్రభుత్వమే'

కాళ్ల : రాష్ట్రంలో మరలా వచ్చేది వైసిపి ప్రభుత్వమేనని డిసిసిబి ఛైర్మన్ పివిఎల్ నరసింహరాజు పేర్కొన్నారు. కోపల్లె గ్రామంలో గడపగడపకూ మన ప్రభుత్వ కార్యక్రమం 3వ రోజు శుక్రవారం నిర్వహించారు. పివిఎల్ నరసింహరాజు ఇంటింటికి తిరుగుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్షేమ పథకాలు అందని వారు ఎవరైనా ఉంటే తన దృష్టికి తెస్తే వారికి సంక్షేమ పథకాలు అందజేస్తామని హామీ ఇచ్చారు.